
# లక్షణాల వారసత్వం.. తరతరాల అనుసంధానం




**పోటీ పరీక్షల ప్రత్యేకం**

## సైకాలజీ

- వికాసాన్ని ప్రభావితం చేసే జైవిక, మనోవైజ్ఞానిక, సాంఘిక, ఉద్వేగ కారకాలు
- వ్యక్తి జీవితంలో వికాసం జీవితాంతం జరిగే ప్రక్రియ
- వికాసాన్ని అనేక అంశాలు ప్రభావితం చేస్తూ ఉంటాయి.
  1. జైవిక కారకాలు
  2. మనోవైజ్ఞానిక కారకాలు
  3. సాంఘిక కారకాలు
  4. ఉద్వేగ కారకాలు

1. **జైవిక కారకాలు:** అనువంశికత (జన్యువులు), పరి పక్వత/పరిణితి, గ్రంథులు, నాడీవ్యవస్థ, అంగ వైకల్యం, వ్యాధులు మొదలైనవి
2. **మనోవైజ్ఞానిక కారకాలు:** మానసిక సామర్థ్యాలు, అభద్రతా భావం, న్యూనతా భావం, తిరస్కరణ, మానసిక ఒత్తిడి, అతి జాగ్రత్త మొదలైనవి
3. **సాంఘిక కారకాలు:** కుటుంబం, పాఠశాల, సమాజం, ప్రసార మాధ్యమాలు మొదలైనవి
4. **ఉద్వేగ కారకాలు:** శారీరక, ఆరోగ్య అభివృద్ధి, ప్రజ్ఞ, కుటుంబ సంబంధాలు, పాఠశాల వాతావరణం, ఉపాధ్యాయుల ప్రవర్తన, సామాజిక అభివృద్ధి, తోటి విద్యార్థులతో సంబంధాలు, చుట్టుపక్కల పరిస్థితులు మొదలైనవి

- వ్యక్తి వికాసాన్ని ప్రభావితం చేసే కారకాల్లో అతి ముఖ్యమైనవి రెండు:
  1. అనువంశికత
  2. పరిసరాలు

**అనువంశికత :** పురుషుడి నుంచి వచ్చే శుక్రకణం, స్త్రీ నుంచి వచ్చే అండంతో కలయిత వల్ల సంయుక్త బీజం ఏర్పడిన క్షణం నుంచి మానవ జీవితం ప్రారంభమవుతుంది

- ఏకకణమైన సంయుక్త బీజం, తల్లి గర్భంలో అనేక సమవిభజనలు జరిగి వివిధ కణాలు, కణజాలాలు, అంగాలు, అవయవాలు ఏర్పడి 9 నెలల పాటు తల్లిగర్భంలో పెరిగి, మానవ శిశువుగా బయటకు వస్తుంది
- వ్యక్తి సహజంగా, తన పూర్వీకుల నుంచి వారసత్వంగా లక్షణాలు పొందడమే అనువంశికత
- ఇక్కడ లక్షణాలు అంటే తల్లిదండ్రులు లేదా పూర్వీకుల – ఎత్తు, బరువు, శారీరక దారుఢ్యం, జుట్టు, కళ్లు, చర్మం, రంగు, ప్రజ్ఞ, సామర్థ్యాలు, సహజాతాలు మొదలైనవి వారి పిల్లలకు రావడం
- అనువంశికత తల్లిదండ్రుల నుంచి ఇతర పూర్వీకుల నుంచి లేదా జాతి నుంచి సంక్రమించే రూపాలు, భౌతిక లక్షణాలు, సామర్థ్యాలు – డగ్లస్, హాల్లెండ్
- ఫలదీకరణ సమయంలోనే అనువంశికత నిర్ణయమైపోతుంది.
- శిశువుకు లభించే అనువంశిక లక్షణాల్లో
  1. తల్లిదండ్రుల నుంచి – 1/2వ వంతు
  2. తాత, అమ్మమ్మ/నాన్నమ్మ నుంచి – 1/4వ వంతు
  3. ముత్తాత, ముత్తవ్వల నుంచి – 1/8వ వంతు
  4. అంతకంటే ముందు తరాల వారి నుంచి 1/12వ వంతు, జాతుల నుంచి 1/32వ వంతు సంక్రమిస్తాయి

### అనువంశికతా విధానం

- పురుషుని నుంచి వచ్చే శుక్రకణం, స్త్రీ నుంచి వచ్చే అండంతో ఫలదీకరణ చెంది ఫలితంగా సంయుక్త బీజం అనే సూక్ష్మ కణం రూపొందుతుంది
- మానవ జీవితానికి ప్రారంభ కణం – సంయుక్త బీజం
- ఈ కణంలో ఉండే గోళాకార నిర్మాణం – కేంద్రకం
- ఈ కేంద్రంలో దారపు పోగుల వంటి నిర్మాణాలు – క్రోమోజోమ్స్
- ఈ క్రోమోజోమ్స్ మీద ఉండే సన్నని పూసల వంటి నిర్మాణాలు – జన్యువులు
- ఈ జన్యువుల్లో ఉండే అనువంశికతా పదార్థం – డీఎన్ఏ
- భౌతిక, మానసిక అభివృద్ధి కోసం ఇది బ్లూప్రింట్ సూచనలు కలిగి ఉన్నది – డీఎన్ఏ
- జన్యువుల నిర్మాణం డీఎన్ఏ, ఆర్ఎన్ఏల వల్ల నిర్ణయిస్తారు
- వారసత్వపు సంక్రమణకు మూలకారణం డీఎన్ఏ అయితే తల్లిదండ్రుల నుంచి లక్షణాలు పిల్లలకు చేరవేయడంతో ఆర్ఎన్ఏ, డీఎన్ఏకు సహాయపడుతుంది
- మానవునిలో అనువంశికత వాహకాలుగా పనిచేసేవి ఈ జన్యువులే
- సంపర్క సమయంలో ముష్కాల (పురుష ప్రత్యుత్పత్తి అవయవాలు) నుంచి అనేక మిలియన్ల శుక్రకణాలు వీర్యం ద్వారా స్ఖలించబడతాయి. వీటిలో 23 క్రోమోజోమ్స్ ఉంటాయి. ఈ శుక్రకణాలు అన్నింటిలో 22 జతల క్రోమోజోమ్స్ సమానంగా ఉంటాయి. 23వ క్రోమోజోమ్స్ లైంగిక క్రోమోజోమ్. దీనిలో X, Y క్రోమోజోమ్స్ ఒక జతగా ఉంటాయి.
- ఎక్స్ క్రోమోజోమ్ పొడవుగా, వై క్రోమోజోమ్ పొట్టిగా ఉంటుంది
- స్త్రీ నుంచి వచ్చే అండంలోనూ 23 క్రోమోజోమ్స్ ఉంటాయి. వీటిలో 22 శారీరక క్రోమోజోమ్స్, 23వ క్రోమోజోమ్ లైంగిక క్రోమోజోమ్. అయితే శుక్రకణంలో మాదిరిగా 23వ క్రోమోజోమ్‌లో తేడాలు ఉండవు. అన్నీ ఒకే రకంగా ఉంటాయి. వీటినే X క్రోమోజోమ్స్ అంటారు.
- సంపర్కంలో మిలియన్స్ కొద్ది శుక్రకణాలు అండం వైపునకు చొచ్చుకొని వెళ్లినా, సాధారణంగా ఒకే శుక్రకణం అండంతో కలుస్తుంది. దీన్నే ఫలదీకరణం అంటారు.
- ఫలదీకరణం వల్ల రెండు కణాల కలయికతో సంయుక్త బీజం ఏర్పడుతుంది. ఇది సమ విభజనలు చెందడంతో వివిధ దశలుగా మార్పులు జరిగి, దాదాపుగా 9 నెలలు తర్వాత మానవ శిశువు జన్మిస్తుంది.
- శిశువు లింగంతో సహా అన్ని శారీరక లక్షణాలు యాదృచ్ఛికంగానే సంభవిస్తాయి
- ఇక్కడ లింగ నిర్ధారణ అనేది పురుషుని మీద ఆధారపడుతుంది
- ఫలదీకరణాన్నే గర్భధారణం అంటారు
- ఫలదీకరణం చెందిన సమయంలోనే వ్యక్తి జననాంతర జీవితాన్ని ప్రభావితం చేసే 4 ముఖ్య అంశాలు నిశ్చతమవుతాయి.

అవి: 1. అనువంశిక వారసత్వం
2. లింగం
3. ఒక గర్భంలో శిశువుల సంఖ్య
4. తోబుట్టువుల్లో శిశువు క్రమసంఖ్య

### కవలలు

- సాధారణంగా ఒక జైగోట్ వల్ల ఒక శిశువు జన్మిస్తుంది. అయితే కొన్ని అసాధారణ పరిస్థితుల్లో కవల పిల్లలు జన్మిస్తారు

1. **సమరూప/ ఏక సంయుక్త – సజాతి/ సరూప**
- ఒక సంయుక్త బీజం రెండు భాగాలుగా విడిపోవడం వల్ల సమరూప కవలలు జన్మిస్తారు
- వీరు ఒకే రూపం, ఒకే లింగ, ఒకే అనువంశికత లక్షణాలు కలిగి ఉంటారు

2. **విభిన్న కవలలు– విజాతి/విరూప కవలలు**
- రెండు అండాలతో, రెండు వీర్యకణాల కలయిక వల్ల రెండు వేర్వేరు సంయుక్త బీజాలు ఏర్పడి, విభిన్న కవలలు జన్మిస్తారు
- వీరు ఒకే లింగం ఉండవచ్చు/ ఉండకపోవచ్చు, ఒకే రూపం, ఒకే అనువంశికత లక్షణాలు కలిగి ఉండరు

3. **అవిభక్త కవలలు – సయామి కవలలు**

### అనువంశిక నియమాలు
(Laws of Heredity)

- ఆస్ట్రియన్ మత గురువు, జన్యుశాస్త్ర పితామహుడు 'గ్రెగర్ మెండల్' బన్ నగరంలో తన ఇంటి పెరటి తోటలో తీపి బఠాణి మీద అనేక ప్రయోగాలు జరిపి 3 అనువంశికత నియమాలను ప్రతిపాదించారు
- అనువంశికతకు సంబంధించి ఈయన రచించిన గ్రంథం – Proceedings of the Natural History Society of Brunn

#### 1. సారూప్య/సామ్య/పోలిక నియమం

- తల్లిదండ్రుల లక్షణాలు తమ పిల్లలకు యథాతథంగా రావడమే సారూప్య నియమం
- తెలివి గల తల్లిదండ్రులకు జన్మించిన పిల్లలందరూ తెలివి గలవారు కావడం

**ఉదాహరణ**
1. మనిషికి మనిషే జన్మించడం
2. మంగోలి, నీగ్రో తెగల ప్రజల రూపమే వారి పిల్లలకు రావడం
3. అందమైన వారికి అందమైన పిల్లలు పుట్టడం
4. పులి కడుపున పులే పుట్టడం

- తుమ్మ చెట్టుకు తులసి మొక్కలు పుట్టవు
- దొంగ కడుపున దొర పుడతాడా? అనే సామెత ఈ నియమాన్ని సమర్థిస్తుంది
- తల్లిదండ్రుల నుంచి అవే జన్యువులు వారి పిల్లలకు సంక్రమించడం ద్వారా తలిదండ్రుల లక్షణాలనే కలిగి ఉండటం వల్ల సారూప్యం ఏర్పడుతుంది

#### 2. వైవిధ్య నియమం

- తల్లిదండ్రుల లక్షణాలకు భిన్నమైన లక్షణాలు గల శిశువులు జన్మించడమే వైవిధ్య నియమం
- తెలివిగల తల్లిదండ్రులకు జన్మించిన పిల్లల్లో కొంతమంది తెలివైనవారు, కొంతమంది తెలివి తక్కువ వారు కావడం

**ఉదా.** అందమైన వారికి అందమైన వారితో పాటు అందవిహీనులు, అందవిహీనులకు అందవిహీనులతో పాటు అందమైన వారు జన్మించడం

- ఊరంతా ఒకదారి, ఉలిపిరి కట్టెది మరోదారి అనే సామెత ఈ నియమాన్ని సమర్థిస్తుంది
- ఒకే తల్లిదండ్రులకు జన్మించిన పిల్లల్లో ప్రత్యేకమైన జన్యువులు కలయిక వల్ల ఈ వైవిధ్యం ఏర్పడుతుంది.

#### 3. ప్రతిగమన/తిరోగమన నియమం

- రక్త సంబంధీకులు, మేనరిక వివాహాల వల్ల జన్యువుల తరుగుదలతో తల్లిదండ్రులకు పూర్తి భిన్నమైన లక్షణాలు ఉన్న శిశువులు జన్మించడమే ప్రతిగమన నియమం
- తెలివిగల తల్లిదండ్రులకు జన్మించిన పిల్లలందరూ తెలివి తక్కువవారు కావడం

**ఉదా.** ఆరోగ్యంగా, అందంగా ఉన్న తల్లిదండ్రులకు అంగవైకల్యం ఉన్న శిశువులు జన్మించడం

- పొడవైన తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలందరూ పొట్టిగా ఉండటంతో పాటు అందమైన వారు జన్మించడం
- సౌమ్యులకు కోపిష్టులు, సౌమ్యులు పుట్టడం
- పండిత పుత్ర పరమ శుంఠ అనే సామెత ఈ నియమాన్ని సమర్థిస్తుంది
- జన్యువుల కలయికలో ప్రబల లక్షణాల పరంపర తరతరానికి తగ్గిపోవడం వల్ల ఈ వైవిధ్యం ఏర్పడుతుంది

**నోట్ :** సమాజంలో నివసించే ప్రతి శిశువు ఈ మూడు అనువంశికతా నియమాల్లో ఏదో ఒక దానికి కచ్చితంగా చెంది ఉంటాడు.

### వ్యక్తి వికాసంపై అనువంశికతా ప్రభావం – పరిశోధనలు

- వ్యక్తి వికాసంపై పరిసరాల కంటే అనువంశికత ప్రభావం ఎక్కువని పరిశోధనలు చేసినవారే అనువంశికతా వాదులు
  1. కెల్లాగ్ దంపతులు – డోనాల్డ్ అనే మానవ శిశువు, గువా అనే చింపాంజీపై పరిశోధన చేశారు
  2. గాల్టన్ – ప్రముఖ వ్యక్తులు, రాజనీతి, పండితుల కుటుంబాల మీద పరిశోధన చేశారు. హెరిడిటరీ జీనియస్ గ్రంథకర్త
  3. పియర్సన్ – డార్విన్, హోమిని కుటుంబంపై పరిశోధన చేశారు
  4. గోడ్డార్డ్ – నైతికంగా పతనం చెందిన మార్టిన్ కుటుంబంపై పరిశోధన చేశారు
  5. డగ్‌డేల్ – అవినీతి గల జ్యూక్స్ కుటుంబంపై పరిశోధన చేశారు
  6. ఆల్‌పోర్ట్ – వ్యక్తుల సుఖదుఃఖాలకు జన్యువుల ప్రభావం అధికం అని తెలిపారు
  7. విన్‌షిప్ – ఎడ్వర్డ్స్ కుటుంబంపై పరిశోధన చేశారు
  8. ఫ్రీమన్ – కవలలు, దాయాదులు, అన్నదమ్ముల్లో ప్రజ్ఞాపాటవాలపై పరిశోధన చేశారు

**శివపల్లి**
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్



**విద్య, ఉద్యోగ సమాచారం**

### ఎంఈసీఎల్ లో...

మినీరత్న కంపెనీ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్ (ఎంఈసీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 108
- పోస్టులు: అకౌంటెంట్, హిందీ ట్రాన్స్‌లేటర్, టెక్నీషియన్, అసిస్టెంట్, మెషినిస్ట్, మెకానిక్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 5
- వెబ్‌సైట్: https://mecl.co.in

### బీడీఎల్ లో..

హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 18
- పోస్టులు: ప్రాజెక్ట్ ఇంజినీర్స్, ప్రాజెక్ట్ డిప్లొమా అసిస్టెంట్స్, ప్రాజెక్ట్ ట్రేడ్ అసిస్టెంట్స్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: జూన్ 15
- వెబ్‌సైట్: www.bdl-india.in

### నేషనల్ ఇన్సూరెన్స్‌లో...

నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 266
- పోస్టులు: స్కేల్ –1 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ (జనరల్/స్పెషలిస్ట్)
- విభాగాలు: డాక్టర్స్, లీగల్, ఫైనాన్స్, ఐటీ, ఆటోమొబైల్ ఇంజినీర్స్, జనరలిస్ట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 3
- వెబ్‌సైట్: https://nationalinsurance. nic.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- టెట్: ఫిజిక్స్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# మొఘలుల అధికారాన్ని ధిక్కరించిన రాజపుత్రులు?

**టెట్ ప్రత్యేకం**

## సోషల్ స్టడీస్

**జూన్ 3 తరువాయి**

61. శ్రీకృష్ణదేవరాయలు రాసిన గ్రంథం?
1. మనుచరిత్ర 2. శ్రీకాళహస్తీశ్వర
3. నృత్యరత్నావళి 4. ఆముక్తమాల్యద

62. చిట్టచివరి గోల్కొండ పాలకుడు?
1. అబ్దుల్లా కుతుబ్‌షా
2. ఇబ్రహీం కుతుబ్‌షా
3. అబుల్ హసన్ తానీషా
4. జంషీద్ కులీ

63. మహ్మద్ కులీ కుతుబ్‌షా నిర్మాణం కానిది?
1. పురానాపూల్ వంతెన
2. చార్మినార్
3. జామా మసీద్
4. హైదరాబాద్ నగరం

64. మల్కీభరాముడుగా పేరు గాంచినది?
1. కులీ కుతుబ్ షా
2. ఇబ్రహీం కుతుబ్ షా
3. మహ్మద్ కులీ కుతుబ్ షా
4. అబుల్ హసన్ తానీషా

65. హయత్ బక్ష్ బేగం పేరుమీదుగా ఏర్పడినది?
1. హుస్సేన్ సాగర్
2. ఉస్మాన్ సాగర్
3. మాసాబ్ ట్యాంక్
4. హయత్ నగర్

66. కంచర్ల గోపన్నను జైలులో పెట్టిన గోల్కొండ సుల్తాన్?
1. అబ్దుల్లా కుతుబ్
2. మహ్మద్ కులీ కుతుబ్ షా
3. అబుల్ హసన్ తానీ షా
4. కులీ కుతుబ్ షా

67. హుస్సేన్ సాగర్‌ను ఎవరి కాలంలో నిర్మించారు?
1. సుల్తాన్ ఇబ్రహీం కుతుబ్ షా
2. అబ్దుల్లా కుతుబ్ షా
3. అబుల్ హసన్ తానీషా
4. జంషీద్ కులీ

68. దక్కనీ ఉర్దూ భాష ఎవరి కాలంలో గ్రాంథిక భాష హోదా పొందింది?
1. ఇబ్రహీం కులీ కుతుబ్ షా
2. అబుల్ హసన్ తానీ షా
3. మహ్మద్ కులీ కుతుబ్ షా
4. మహ్మద్ కుతుబ్ షా

69. హుస్సేన్ సాగర్ నిర్మించిన సంవత్సరం?
1. 1558 2. 1560
3. 1562 4. 1564

70. స్వాతంత్ర్య దినోత్సవం రోజు భారత ప్రధాని జాతినుద్దేశించి ఎక్కడ నుంచి ప్రసంగిస్తారు?
1. కుతుబ్ మీనార్
2. ఎర్రకోట
3. పార్లమెంట్ భవన్
4. రాష్ట్రపతి భవన్

71. మొఘలుల అధికారాన్ని ధిక్కరించిన రాజపుత్రులు?
1. రణతంబోర్ పాలకులు
2. చిత్తోడ్ పాలకులు
3. మార్వార్ పాలకులు
4. అంబర్ పాలకులు

72. సర్వాయి పాపన్న ఏ మొఘల్ చక్రవర్తికి సమకాలీనుడు?
1. బాబర్ 2. అక్బర్
3. షాజహాన్ 4. ఔరంగజేబు

73. అసఫియా గ్రంథాలయాన్ని నిర్మించింది?
1. మీర్ ఉస్మాన్ అలీఖాన్
2. సిరాజుద్దౌలా
3. మీర్ మహబూబ్ అలీ ఖాన్
4. నిజాం– ఉల్– ముల్క్

74. 1908లో మూసీ నది వరదలు తీవ్రంగా వచ్చినప్పుడు సహాయ కార్యక్రమాలు చేపట్టిన నిజాం?
1. మహబూబ్ అలీఖాన్
2. మీర్ ఉస్మాన్ అలీఖాన్
3. అఫ్జలుద్దౌలా
4. నాసిరుద్దౌలా

75. ఔరంగజేబు మొఘల్ సామ్రాజ్యంలో విలీనం చేసిన దక్కన్ రాజ్యాలు?
1. బీజాపూర్ 2. గోల్కొండ
3. అహ్మద్ నగర్ 4. 1, 2

76. రాజపుత్ర స్త్రీలకు జన్మించిన మొఘల్ యువరాజులు?
1. జహంగీర్ 2. అక్బర్
3. షాజహాన్ 4. 1, 3

77. షాజహాన్ తల్లి?
1. శంబర్ రాకుమార్తె
2. మేవాడ్ రాణి
3. జోధ్‌పూర్ యువరాణి
4. జైసల్మేర్ రాకుమార్తె

78. అక్బర్ నామా గ్రంథ రచయిత?
1. తులసీదాస్
2. అబుల్ ఫజల్
3. అమీర్‌ఖుస్రూ
4. అక్బర్



79. స్వతంత్ర మరాఠా రాజ్యాన్ని స్థాపించింది?
1. గోవింద్ సింగ్
2. బాలాజీ విశ్వనాథ్
3. శివాజీ
4. సాంపూ

80. అసఫ్‌జాహీ వంశ పాలనను హైదరాబాద్‌లో స్థాపించింది?
1. నాసర్‌జంగ్ 2. నిజాం అలీ
3. సలాబత్‌జంగ్ 4. చిన్‌లిచ్‌ఖాన్

81. 1764లో ఫ్రెంచి వారితో ఓడించబడిన భారతీయ పాలకుడు?
1. హైదరాబాద్ నిజాం
2. మరాఠా పీష్వా
3. ఆర్కాట్ నవాబు
4. మైసూర్ సుల్తాన్

82. 1857 తిరుగుబాటు కాలంలో హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెన్సీని ముట్టడించింది?
1. రావు సాహెబ్
2. తుర్రెబాజ్‌ఖాన్
3. పీర్ సాహెబ్
4. నానాసాహెబ్

83. స్వదేశీ రాజుల ఆస్థానంలో ఉంటూ వారిని నియంత్రించే ఆంగ్లేయ అధికారి?
1. గవర్నర్ 2. వైస్రాయ్
3. రెసిడెంట్ 4. చీఫ్ కమిషనర్

84. తూర్పుండియా కంపెనీకి రాయల్ చార్టర్ ద్వారా వ్యాపార గుత్తాధిపత్యం ఇచ్చిన ఇంగ్లండ్ పాలకుడు?
1. మొదటి జేమ్స్
2. విక్టోరియా రాణి
3. రెండో జేమ్స్
4. ఎలిజబెత్ రాణి

85. మద్రాసు ప్రాంత ఉత్తర సర్కార్ జిల్లాలను ఆంగ్లేయలకిచ్చినది?
1. హైదరాబాద్ నిజాం
2. ఆర్కాట్ రాజు
3. విజయనగర వాసులు
4. గోల్కొండ సుల్తానులు

86. చివరి మొఘల్ చక్రవర్తి?
1. రెండో షా ఆలం
2. బహుదూర్‌షా జాఫర్
3. రెండో అక్బర్
4. అహ్మద్ షా–2

87. 1857 తిరుగుబాటు తర్వాత భారతీయులకు పలు హామీలు ప్రకటన జారీ చేసిన ఇంగ్లండ్ రాణి?
1. ఎలిజబెత్ 2. విక్టోరియా
3. క్యాథరీన్ 4. అలెగ్జాండ్రియా

88. రాష్ట్రకూటులు ఎవరికి సామంతులు?
1. చోళులు 2. చాళుక్యులు
3. గుప్తులు 4. పల్లవులు

89. పుట్టుకతో క్షత్రీయులు కానివారు రాజ్యపాలన చేపట్టేటప్పుడు చేసే సంస్కారం?
1. హిరణ్యగర్భ 2. అశ్వమేధ
3. రాజసూయ 4. వాజపేయ

90. కితాబ్–ఉల్–హింద్ అనే అరబిక్ గ్రంథాన్ని రచించనది?
1. అల్‌బెరూనీ 2. మహ్మద్ గవాన్
3. ఫిరదౌసి 4. అమీర్ ఖుస్రూ

91. కింది పాలకులు వారు పరిపాలన చేసిన ప్రాంతాలకు సంబంధించి తప్పుగా ఉన్న జతను గుర్తించండి?
1. గాంగులు – ఒడిశా
2. చేర – కేరళ
3. రాష్ట్రకూటులు – తమిళనాడు
4. పాండ్యులు – తమిళనాడు

92. కాకతీయుల రాజధాని హనుమకొండ నుంచి ఓరుగల్లుకు మార్చిన రాజు?
1. గణపతి దేవుడు
2. రుద్రమదేవి
3. రుద్రదేవుడు
4. ప్రతాపరుద్రుడు

93. విజయనగర సామ్రాజ్యంలో సామాన్యప్రజలు ఎన్నో భాగంలో నివసిస్తారు?
1. మొదటి భాగం 2. రెండో భాగం
3. మూడో భాగం 4. నాలుగో భాగం

94. పర్షియాలో హుమయూన్‌కు సహకరించిన రాజు ?
1. సఫావిద్‌షా 2. హరూన్
3. కాశీం 4. అల్‌బెరూనీ

95. సుల్హా–హీ–కుల్ విధానాన్ని ప్రవేశపెట్టినది?
1. బాబర్ 2. అక్బర్
3. షాజహాన్ 4. హుమాయూన్

96. బీఆర్ అంబేద్కర్ జీవిత కాలం?
1. 1881–1959
2. 1891–1956
3. 1899–1961
4. 1888–1951

97. కింది వాటిలో బీఆర్ అంబేద్కర్ నిర్వహించిన పదవి?
1. రాజ్యాంగసభ అధ్యక్షులు
2. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులు
3. రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షులు
4. రాజ్యాంగ సభ సలహాదారుడు

98. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ శాఖ మంత్రి?
1. బీఆర్ అంబేద్కర్
2. జాన్ మథాయ్
3. బాబూ జగ్జీవన్ రామ్
4. హీరాలాల్ జీ కానియా

99. అంబేద్కర్ 9 సంవత్సరాల వయస్సులో 1901లో కోరగానే వెళ్లినప్పుడు అతడిని బండి ఎక్కించుకోడానికి అక్కడి వారు నిరాకరించడానికి కారణం?
1. అంబేద్కర్ వద్ద డబ్బు లేకపోవడం
2. బండిలో ఖాళీ లేకపోవడం
3. అంబేద్కర్ మహర్ కులానికి చెందినవాడు కావడం
4. అంబేద్కర్‌కు అక్కడి భాష తెలియకపోవడం

100. 'జూఠన్' జీవిత చరిత్రను రాసినవారు?
1. ఓం నరేష్ వాల్మీకి
2. ఓం ప్రకాష్ వాల్మీకి
3. ఓం సురేష్ వాల్మీకి
4. ఓం మహేష్ వాల్మీకి

101. భారతదేశంలో కుల వ్యవస్థ ఎవరి కాలంలో ఏర్పడింది?
1. వేటగాళ్ల సమాజంలో
2. వేదకాల సమాజంలో
3. శిలాయుగ సమాజంలో
4. తొలి గణ రాజ్యాల కాలంలో

102. మధ్యాహ్న భోజన పథకాన్ని మొదట ప్రారంభించిన రాష్ట్రం?
1. కర్ణాటక 2. తమిళనాడు
3. ఆంధ్రప్రదేశ్ 4. కేరళ

103. మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 6 నెలల్లోపు ప్రవేశపెట్టాలని సుప్రీం కోర్టు ఆదేశించిన సంవత్సరం?
1. 2000 2. 2001
3. 2002 4. 2003

104. రాష్ట్రాల్లో ఎగువ సభకు గల పేరు?
1. విధాన సభ 2. శాసన పరిషత్
3. శాసన సభ 4. శాసన మండలి

105. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య?
1. 115 2. 117
3. 119 4. 121

106. శాసనసభ సంవత్సరానికి కనీసం ఎన్నిసార్లు సమావేశమవుతుంది?
1. నాలుగుసార్లు 2. మూడుసార్లు
3. రెండుసార్లు 4. ఒకసారి

107. శాసనసభ కాల పరిమితికి సంబంధించి సరైన వాక్యం?
1. రాష్ట్ర శాసనసభ కాలపరిమితి 5 సంవత్సరాలు
2. శాసనసభ కాలపమితి కంటే ముందే గవర్నర్ రద్దు చేయవచ్చు
3. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో శాసనసభ కాలపరిమితి ఒక సంవత్సరం పార్లమెంటు పెంచవచ్చు
1. 1, 2, 3 2. 1, 3
3. 1, 2 4. 2, 3

108. శాసన మండలి సభ్యుడిని ఏ విధంగా వ్యవహరిస్తారు?
1. MLA 2. MLC
3. MPTC 4. MP

109. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గంలో సగటున గల ఓటర్ల సంఖ్య?
1. 13 లక్షలు 2. 1.5 లక్షలు
3. 1.7 లక్షలు 4. 2.0 లక్షలు

110. శాసనసభ సభ్యుడు పోటీ చేయడానికి కావలసిన కనీస వయస్సు?
1. 21 సంవత్సరాలు
2. 25 సంవత్సరాలు
3. 30 సంవత్సరాలు
4. 35 సంవత్సరాలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 61.4 | 62.3 | 63.1 | 64.2 |
| 65.3 | 66.3 | 67.1 | 68.3 |
| 69.3 | 70.2 | 71.2 | 72.4 |
| 73.3 | 74.1 | 75.4 | 76.4 |
| 77.3 | 78.2 | 79.3 | 80.4 |
| 81.3 | 82.2 | 83.3 | 84.4 |
| 85.1 | 86.2 | 87.2 | 88.2 |
| 89.1 | 90.1 | 91.3 | 92.3 |
| 93.4 | 94.1 | 95.2 | 96.2 |
| 97.2 | 98.1 | 99.3 | 100.2 |
| 101.2 | 102.3 | 103.2 | 104.4 |
| 105.3 | 106.3 | 107.1 | 108.2 |
| 109.3 | 110.2 | | |

రామాంజనేయులు, ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్